# మధ్యయుగం - భారత ఆర్థిక స్థితి

**1.** చోళుల కాలం నాటి పన్నుల విధానాలను జతపరచండి.

| పన్ను | విధింపు |
|---|---|
| i) శెట్టిరాయ్ | a) వర్తక సుంకాలు |
| ii) ఉప్పాయం | b) ఉప్పుమీద పన్ను |
| iii) పాడికావల్ కూలి | c) పోలీస్ పన్ను |
| iv) అంగాడి పట్టం | d) సంతలపై పన్ను |

1) i-a, ii-c, iii-b, iv-d
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-d, ii-a, iii-b, iv-c
4) i-c, ii-a, iii-b, iv-d

**2.** చోళుల కాలంనాటి "పారిగ పట్టగమ్" అనేది.....

1) భూమి శిస్తు వివరాలను నమోదు చేసే పుస్తకం
2) రాజ్య ఆదాయ, వ్యయాలను నమోదు చేసే పుస్తకం
3) వ్యవసాయ ఉత్పత్తి, సంపదలను నమోదు చేసే పుస్తకం
4) పశుసంపద వివరాలను నమోదు చేసే పుస్తకం

**3.** తెలిక వారిపై చోళులు విధించిన పన్ను ఏది?

1) తరైయిరై
2) శెక్కిరై
3) తట్టార్ పట్టం
4) వళక్కునీర్ పట్టం

**4.** చోళులు మగ్గంపై విధించిన పన్నును ఏమంటారు?

1) తరైయిరై 2) వళక్కునీర్ 3) చోళంబు 4) వళనీర్

**5.** చోళులు 'తట్టార్ పాట్టం' అనే పన్ను ఎవరిపై విధించే వారు?

1) మంగలి 2) చాకలి 3) నేత 4) స్వర్ణకారులు

**6.** చోళులు నీటి వనరులపై విధించిన పన్ను ఏమిటి?

1) తట్టారు వన్నం 2) వళక్కునీర్ పట్టం 3) తన్నీర్ కొమంగల్ 4) శెట్టిరాయ్

**7.** 'చోళ ధాన్యాగారం'గా ప్రసిద్ధి చెందిన ధాన్యాగారం ఎక్కడ ఉంది?

1) తంజావూర్ 2) చిదంబరం 3) శ్రీకాళహస్తి 4) తునియార్

**8.** మణిగ్రామ్, అయిన్నూర్ వార్ వర్తక శ్రేణులు ఎవరి కాలంలో ఖ్యాతి పొందాయి?

1) చోళులు 2) గుప్తులు 3) తుగ్లక్‌లు 4) ఢిల్లీ సుల్తానులు

**9.** అల్లావుద్దీన్ ఖిల్జీ పొలాల సర్వే, శిస్తు నిర్ణయం కోసం నియమించిన ఉద్యోగి ఎవరు?

1) దివాన్-ఇ-పటేల్
2) దివాన్-ఇ-ముష్టిఖ్‌రాజ్
3) అమిల్-ఇ-పటేల్
4) పై అందరూ

**10.** అల్లావుద్దీన్ ఏర్పాటు చేసిన నూతన ఉద్యోగ వర్గం ఏది?

1) అమీన్ 2) మండి 3) అమీల్ 4) జమీన్

**11.** అల్లావుద్దీన్ ఖిల్జీ కాలంలో రైతుల నుంచి ప్రత్యక్షంగా పన్ను వసూలు చేసేవారిని ఏమనేవారు?

1) హుళియా 2) అమీల్ 3) ముక్తీలు 4) జిజియాలు

www.eenadupratibha.net



R-11-2-17

**12.** ఢిల్లీ సుల్తానుల కాలంనాటి ఆర్థిక శాఖ ఏది?

1) దివాన్-ఇ-వజారత్ 2) దివాన్-ఇ-ఆర్జ్ 3) దివాన్-ఇ-ఖాఖా 4) దివాన్-ఇ-రిసాలత్

**13.** 'దివాన్-ఇ-వజారత్' అనే ఆర్థిక శాఖకు ఎవరు నాయకత్వం వహించేవారు?

1) వజీర్ 2) ముమాలిక్ 3) నాయబ్ 4) ఏదీకాదు

**14.** ఢిల్లీ సుల్తానుల కాలంలో వ్యవసాయ కార్యకలాపాలు చూసుకునే వారిని ఏమనేవారు?

1) సర్-ఇ-జాందర్ 2) అమీర్-ఇ-కోహీ 3) దివాన్-ఇ-బందగాన్ 4) అమీర్-ఇ-జాందర్

**15.** ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో 'దివాన్-ఇ-ముస్తిఖ్‌రాజ్'ల ప్రధాన విధి ఏమిటి?

1) రెవెన్యూ నిర్ణయం 2) రెవెన్యూ బాకీ వసూలు

3) భూ దానాలు 4) సైనికులకు ఆదాయ పంపిణీ

**16.** కాకతీయుల కాలంలో వాణిజ్య సుంకాల వసూలు అధికారం పొందిన వర్తక శ్రేణులు ఏవి?

ఎ) వీర బలన్జనమయ బి) అయ్యావాళ సి) కోమటి డి) రెడ్డి ఇ) వెలమ

1) ఎ, బి, సి, డి 2) ఎ, బి 3) బి, సి, డి, ఇ 4) ఎ, సి, డి, ఇ

**17.** కాకతీయుల కాలం నాటి ఆర్థిక పరిస్థితులు తెలిపిన విదేశీయులు ఎవరు?

ఎ) అమీర్‌ఖుస్రూ బి) మార్కోపోలో సి) బెర్నియర్

1) ఎ, సి 2) బి, సి 3) ఎ, బి 4) ఎ మాత్రమే

**18.** కాకతీయుల కాలంలో ఏ ప్రాంతంలో సువాసనలు వెదజల్లే బియ్యం పండించినట్లు మార్కోపోలో తెలిపాడు?

1) మైసోలియా 2) పల్నాటిసీమ 3) ఓరుగల్లు 4) మోటుపల్లి

**19.** ప్లీని అభిప్రాయం ప్రకారం కాకతీయుల కాలంలో వస్త్ర తయారీకి ప్రసిద్ధి చెందిన ప్రాంతం ఏది?

1) గోల్కొండ 2) నిర్మల్ 3) మైసోలియా 4) గుత్తికొండ

**20.** కాకతీయుల కాలంలో రత్న కంబళ్లు, మఖమల్ వస్త్రాల ఉత్పత్తి కేంద్రం ఏది?

1) ఓరుగల్లు 2) నిర్మల్ 3) మైసోలియా 4) ఏదీకాదు

**21.** కాకతీయుల కాలంలో ఇనుము పరిశ్రమ ఎక్కడ ఉండేది?

ఎ) గుత్తికొండ బి) పల్నాటిసీమ సి) నిర్మల్ డి) మోటుపల్లి

1) ఎ, బి, సి 2) బి, సి, డి 3) ఎ, బి 4) సి, డి

**22.** కాకతీయుల కాలంలో డమాస్కస్ కత్తులకు ప్రసిద్ధి గాంచిన ప్రాంతం ఏది?

1) నిర్మల్ 2) పల్నాడు 3) ఓరుగల్లు 4) ఏదీకాదు

**23.** మార్కోపోలో అభిప్రాయం ప్రకారం కాకతీయుల కాలంలో వజ్రాలకు ప్రసిద్ధిగాంచిన కేంద్రం ఏది?

1) ఆంధ్ర 2) రామప్ప 3) గోల్కొండ 4) మోటుపల్లి

**24.** 'మోటుపల్లి శాసనం' దేని గురించి తెలుపుతుంది?

1) కాకతీయుల ఎగుమతులు, దిగుమతులు 2) కాకతీయుల పుట్టుక, ఆవిర్భావం

3) కాకతీయుల న్యాయపాలన 4) కాకతీయుల కాలంలో వ్యవసాయ స్థితి

**25.** కాకతీయుల కాలంలో ఎవరు పన్ను వసూలు చేసేవారు?

1) సుంకాధికారి 2) నగరీశ్రాకావళి 3) మండిలేశ్వర 4) నగరి అధికారి

**26.** కాకతీయుల కాలంలో 'అరి' అంటే?

1) భూమి శిస్తు 2) భూకొలత 3) శిక్షించే విధానం 4) ఎగుమతులు

**27.** కాకతీయుల కాలంలో రాజును దర్శించేటప్పుడు ఇచ్చే కానుక ఏమిటి?

1) ఉపకృతి 2) అప్పనం 3) దర్శనం 4) వెలిచేను

**28.** అధికారులు చేసిన మేలుకు ప్రతిఫలంగా కాకతీయ రాజులు ఇచ్చేది?

1) దర్శనం 2) ఉపకృతి 3) అప్పనం 4) అరి

**29.** కాకతీయులకు ఆనాటి ప్రజలు అకారణంగా చెల్లించేదాన్ని ఏమనేవారు?

1) దర్శనం 2) అప్పనం 3) శెక్కెరై 4) శెట్టిరాయ్

**30.** కాకతీయుల కాలంలో సాగుభూమి విభజన ఏ విధంగా ఉండేది?

ఎ) వెలిచేను బి) నీరు నేల సి) తోట భూమి

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) ఎ, బి, సి

**31.** కాకతీయుల కాలం నాటి నాణేలకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

ఎ) నాణేల్లో పెద్దది - నిష్క బి) బంగారు నాణెం - గద్యాణం సి) వెండి నాణెం - రూక

1) ఎ, బి 2) ఎ, బి, సి 3) బి, సి 4) ఎ, సి

**32.** 'అమరం' అంటే?

1) విజయనగర రాజులు అమరనాయకులకు చేసిన భూదానాలు

2) విజయనగర రాజులు బ్రాహ్మణులకు చేసిన భూదానాలు

3) విజయనగర రాజులు కవులకు చేసిన భూదానాలు

4) విజయనగర రాజులు శూద్రులకు చేసిన భూదానాలు

**33.** విజయనగర రాజుల కాలంలో నగదు రూపంలో శిస్తు చెల్లించే భూములు?

1) కొడాంబారు భూములు 2) భండరవాడ భూములు

3) ఉంబలి భూములు 4) ఏదీకాదు

**34.** విజయనగర రాజుల కాలంలో మీరాంబర్ భూములకు పన్ను చెల్లించే విధానం?

1) ఉత్పత్తిలో భాగం 2) నగదు విధానం 3) జంతు రూపం 4) పైవన్నీ

**35.** విజయనగర రాజులు యాచకులపై విధించిన పన్ను ఏది?

1) కట్టణం 2) కళ్యాణ కనికం 3) గణాచారి 4) కడమయి

**36.** 'కళ్యాణ కనికం' అనే పన్నును విజయనగర రాజులు దేనిపై విధించారు?

1) జననం 2) మరణం 3) వివాహం 4) విందులు

**37.** విజయనగర రాజుల కాలంనాటి 'కైక్కోలాస్' ప్రధాన వృత్తి ఏది?

1) వర్తక వాణిజ్యం 2) వ్యవసాయం 3) నేత 4) స్వర్ణకారులు

**38.** విజయనగర రాజుల కాలంలో దైవ కార్యక్రమాల నిర్వహణకు మాన్యాలు అనే భూములపై ఉన్న పన్ను ఎంత?

1) ఉత్పత్తిలో సగభాగం 2) ఉత్పత్తిలో పావు వంతు

3) పన్ను రహితం 4) ఉత్పత్తిలో ముప్పావు వంతు

**39.** విజయనగర రాజుల కాలంలో వజ్రాల కోసం తవ్వకాలు జరిపిన ప్రాంతాలు ఏవి?

1) రామల్ల కోట 2) వజ్రకరూర్ 3) 1, 2 4) ఏదీకాదు

**40.** విజయనగర రాజులు 'దేవాదాయ గ్రామాన్ని' ఎవరికి ఇచ్చారు?

1) మత సంస్థలు 2) సామంతులు 3) సైనికులు 4) రైతులు

**41.** భారతదేశంలో మొట్టమొదటిసారిగా పట్టు పురుగుల పెంపకాన్ని ఎవరు ప్రవేశపెట్టారు?

1) అక్బర్ 2) బాబర్ 3) హుమయూన్ 4) ఫిరోజ్ షా తుగ్లక్

**42.** ఢిల్లీ సుల్తానుల కాలంలో భూమిశిస్తు వల్ల వచ్చే ఆదాయాన్ని ఏమనేవారు?

1) ఖరజ్ 2) పాయక్ 3) ఖసాఖైల్ 4) ఏదీకాదు

**43.** ఢిల్లీ సుల్తానుల కాలంలో 'మహర్' అనే నాణేలను దేంతో తయారు చేసేవారు?

1) వెండి 2) తగరం 3) రాగి 4) బంగారం

**44.** ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో ముస్లిం రైతులపై విధించిన పన్ను ఏమిటి?

1) ఖరజ్ 2) ఉషర్ 3) జిజియా 4) ఘర్రై

**45.** మహ్మద్ బిన్ తుగ్లక్ ప్రవేశపెట్టిన 'సాంద్‌బార్' అనేది దేనికి ఉద్దేశించింది?

1) పారిశ్రామిక రుణాలు 2) వ్యవసాయ రుణాలు

3) మగ్గం కోసం రుణాలు 4) కాలువలపై పన్నులు

**46.** దివాన్-ఇ-వక్ఫ్ (ఆదాయ వ్యయాలు) అనే శాఖను ఎవరు ఏర్పాటు చేశారు?

1) జలాలుద్దీన్ ఖిల్జీ 2) మహ్మద్ బిన్ తుగ్లక్

3) హుమయూన్ 4) అల్లావుద్దీన్ ఖిల్జీ

**47.** ఢిల్లీ సుల్తానుల కాలం నాటి నాణేలకు సంబంధించి కిందివాటిలో ఏది సరైంది?

ఎ) వెండి నాణెం - టంకా

బి) మహర్ - బంగారు నాణెం

సి) అస్లి - వెండి నాణెం

1) ఎ, బి 2) బి, సి 3) సి మాత్రమే 4) ఎ, బి, సి

**48.** అల్లావుద్దీన్ ఖిల్జీ ప్రవేశపెట్టిన రాగి నాణెం ఏది?

1) టంకా 2) జిట్టల్ 3) బిరంజ్ 4) అస్లి

**49.** అల్లావుద్దీన్ ఖిల్జీ కాలంలో 'టంకా' నాణేన్ని దేంతో తయారు చేసేవారు?

1) రాగి 2) ఇత్తడి 3) వెండి 4) బంగారం

**50.** నాణేలపై తేదీలను వేయించిన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?

1) అల్లావుద్దీన్ ఖిల్జీ 2) ఫిరోజ్ షా

3) మహ్మద్ బిన్ తుగ్లక్ 4) ఇబ్రహీం లోడి

**51.** బహమనీ రాజ్యంలో ఆర్థిక కార్యదర్శి ఎవరు?

1) కొత్వాల్ 2) నజీర్ 3) వజీర్ 4) సదర్ జహన్

**52.** బహమనీ రాజ్యంలో కుటీర పరిశ్రమలకు ప్రాధాన్యం పొందిన పట్టణాలు ఏవి?

ఎ) బీదర్

బి) గుల్బర్గా, రాయ్‌చూర్

సి) నిర్మల్, భువనగిరి డి) నాందేడ్

1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి 3) బి, సి, డి 4) ఎ, సి, డి

**53.** బహమనీ సామ్రాజ్యంలో వరంగల్‌లో ఏ పరిశ్రమ వర్ధిల్లింది?

1) నౌకా పరిశ్రమ
2) బంగారు వస్తువులు
3) తోలు పరిశ్రమ
4) సుగంధ ద్రవ్యాలు

**54.** షేర్షా కాలం నాటి 'అష్రఫి' అంటే....

1) బంగారు నాణెం
2) వెండి నాణెం
3) భూముల్లో నాసిరకమైనవి
4) మేలైన భూములు

**55.** షేర్షా కాలంనాటి ఆర్థిక శాఖ ఏది?

1) దివాన్-ఇ-వజీర్
2) దివాన్-ఇ-ఆరిబ్
3) దివాన్-ఇ-రసాలత్
4) దివాన్-ఇ-కాజి

## జవాబులు

**1-2; 2-1; 3-2; 4-1; 5-4; 6-2; 7-1; 8-1; 9-2; 10-3; 11-2; 12-1; 13-1; 14-2; 15-2; 16-2; 17-3; 18-3; 19-3; 20-1; 21-3; 22-1; 23-3; 24-1; 25-1; 26-1; 27-3; 28-2; 29-2; 30-4; 31-2; 32-1; 33-1; 34-1; 35-3; 36-3; 37-3; 38-3; 39-3; 40-1; 41-4; 42-1; 43-4; 44-2; 45-2; 46-1; 47-4; 48-2; 49-3; 50-1; 51-2; 52-2; 53-3; 54-1; 55-1.**

**రచయిత: దాసరి రాజేందర్**